# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం**


మా కాలనీలో అందరూ మొబైల్స్ తీసుకున్నాక, బంధువులు, కుటుంబ సభ్యుల, పురజనుల వత్తిడి పెరిగి నేను కూడా రెండు మొబైల్స్ తీసుకున్నాను.

ఒకటి నాకు, రెండోది భార్యకి. మొబైల్స్ రెండూ చార్జీ చేయించాక కథ మొదలయ్యింది.

★★★

ఉదయం 8 గం॥ 30 ని॥ నా గదిలో మొబైల్ మ్రోగింది.

"హలో" అన్నాను.



# సెల్-హోల్

-ఎం. వీరేశ్వరరావు

"శ్రీచక్రం పంపరా?"

"ఏ నెంబర్ కావాలి" అన్నాను. ఉదయమే రాంగ్‌నెంబర్ అనుకుంటూ!

"బుద్ధిలేదా? డబ్బులు ముందే పంపించా కదా! శ్రీచక్రం పంపు!" అన్నాడు. రాంగ్ నెంబర్ పైగా దబాయిస్తున్నాడు.

"ఎదురుగా ఉంటే రథచక్రం విసిరేవాడిని! ఫోన్ కట్ చెయ్యి" కాల్ కట్ చేసాను. ఆఫీసుకు బయలుదేరాను.

సమయం 11 గం॥. క్యాలెండర్‌లో దుర్ముహూర్తం ఉండవచ్చు. మొబైల్ మ్రోగింది.

"హాయ్ ఎక్కడ ఉన్నావు?" అడిగింది భార్య.

"ఎక్కడ ఉంటాను? ఆఫీసులో కంప్యూటర్ దగ్గర!"

"కొంచెం సరదాగా మాట్లాడు డాళింగ్!"

"మనం చెట్టు చుట్టూ తిరిగే వాలంటైన్ ప్రేమికులం కాదు! పెళ్లయ్యి పదేళ్లు అయ్యింది! అర్జంటు ఏదైనా ఉంటే చెప్పు. ఊరికే మొబైల్ ఖర్చు పెంచకు" అన్నాను విసుగ్గా!

"హు ఈ జిడ్డు మనిషికి ఏం తెలియదు! అలా చెవికి సెల్ పెట్టుకొని గాలిలో తేలిపోతూ మాట్లాడ్డం..!" అంటూ లైన్ కట్ చేసింది.

'గాలిలో తేలిపో. బిల్లు వచ్చాక నేల మీదకు రావచ్చు' అనుకొని ఫైల్స్‌లో తల దూర్చాను.

నా మొబైల్ ఫోన్ నెంబర్ బాస్ నోట్ చేసుకున్నాడు.

ఇంక ఇరవై నాలుగు గంటలూ 'స్టే కనెక్టడ్'

సాయంత్రం ఇంటికి వస్తుంటే మళ్ళీ మోగింది.

ఏదో తెలియని నెంబరు.

"హలో" అన్నాను. వెంటనే మొబైల్ నుండి.

'మసక మసక చీకటిలో మల్లె తోట వెనకాల మాపటేల కలుసుకో! నీమ నసైనది దొరుకుంది ఇలాంటి పాటలు రింగ్ టోన్‌లుగా కావాలా? చెయ్యండి ఎస్ఎంఎస్ 3643కి నిముషానికి 6 రూపాయలు మాత్రమే!' అని వచ్చింది.

'ఇలాంటివి డౌన్‌లోడ్ చేస్తే జీవితం మసకేం ఖర్మ, ఫుల్లు చీకటిలోకి పోతుంది!" అనుకొని సెల్ ఆఫ్ చేసాను.

★ ★ ★

"సెల్ ఎందుకు ఆఫ్ చేసారు? వచ్చేటప్పుడు 'స్కిన్ మిరాకిల్' క్రీమ్ తీసుకురమ్మని చెబుదామనుకున్నాను" అంది భార్య.

"ఓహో సెల్ ఆఫ్ చెయ్యడం మంచిదయ్యింది. యాభై మిగిలాయి" అన్నాను నేను.

"వెళ్లండి భార్య అందంగా కనబడటం ఇష్టంలేదా? హు" అంటూ వంటింట్లోకి వెళ్లిపోయింది శ్రీమతి.

రాత్రి పది గంటలకి మళ్లీ మొబైల్ మ్రోగింది. బాస్ ఫోన్ అది!

"చూడు నిరంజనం, మన ఇన్‌కమ్‌టాక్స్ యాక్ట్ సెక్షన్ 64లో నాలుగో లైన్‌లో ఏం ఉందో చెప్తావా?"

'నా శ్రాద్ధం ఉంది' అని మనస్సులో అనుకొని 'పదివేలకి మించకూడదు' అని వుంది అని చెప్పి సెల్ ఆఫ్ చేసి నేతి బీరకాయలో నేతిశాతమంతో మొబైల్ వల్ల 'శాంతి' శాతమంత అనుకొని నిద్రలోకి జారుకున్నాను.

★ ★ ★

నాలుగు రోజులనుండి మా ఆవిడ గొడవ చెయ్యడంతో మూడు వందలకి ఐదువందల రూపాయల టాక్‌టైం అనే కూపన్ రీచార్జీ చేయించడానికి వెళ్లాను.

కూపన్ రీచార్జ్ చేసాక, టాక్సులు పోను టాక్‌టైం 256 రూ॥ వచ్చింది. అదేమిటని అడిగితే ఇండియాటెల్ వాడు చెప్పాడు.

"మీరు రాత్రి పన్నెండు గంటలనుండి ఉదయం 5-30 ని॥ల వరకూ మాట్లాడితే చార్జ్ 30 పైసలు పడుతుంది"

"అర్ధరాత్రి అంకమ్మ శివాలులా నిద్రమానుకుని మాట్లాడాలా?"

"అలా జరగదు కాబట్టి మాకు లాభం. అందుకే 'కండిషన్స్ అప్లై' చదవాలి"

"అది చిన్న ప్రింటులో ఉంటుంది కదా!"


"అదే తమాషా! చేప వలలో పడ్డాక కండిషన్స్ అప్లై కనిపిస్తుంది"

మొబైల్ విసిరి బిఎస్ఎన్ఎల్ లాండ్ లైన్ తీసుకుంటే ఎంత హాయి అనుకున్నా.



## అన్యాయం కదూ?

ఐపియల్‌లో తలపడుతున్న చెన్నయ్ సూపర్ కింగ్స్‌కి బ్రాండ్ అంబాసిడర్‌గా ఎన్నికైన నయనతారని ఇప్పుడా కాంట్రాక్టు నుంచి తొలగించివేసారు జట్టు మేనేజ్‌మెంట్. అసలామె టీం ప్రచారానికి ఎలాంటి ఆసక్తి కరబరచకపోవడమే దీనికి కారణమట. తనని ఇలా తొలగించిన సంగతి పత్రికల ద్వారానే తనకి తెలిసిందని, తనకి ఎలాంటి ఇంటిమేషనూ లేదని, తన అనారోగ్య కారణంగా హాజరు కానంత మాత్రానా ఇలాంటి నిర్ణయం తీసుకోడం బాలేదని వాపోయింది నయనతార. ఆమె సంగతెలా వున్నా నయనతారకి బదులుగా బ్రాండ్ అంబాసిడర్‌గా ఇప్పుడా పొజిషన్ని త్రిష కొట్టేసిందిట.



వచ్చేటప్పుడు 'మీ రాశి ఫలితాలు తెలుసుకోవాలని ఉందా? ఎస్ఎంఎస్ చెయ్యండి 3000కి' అంటూ తియ్యని కంఠం పలికింది నా మొబైల్‌లో.

"నా రాసులు కరుగుతున్నాయి" అని సెల్ కట్ చేసాను.

★ ★ ★

మా ఆఫీసులో వామనరావు అనే వ్యక్తి ఎక్కౌంట్స్ అసిస్టెంట్‌గా జాయిన్ అయ్యాడు.

నవ్వుతూ అందర్నీ పలకరిస్తాడు. నాతో పరిచయం పెరిగింది. మా ఇంటికి వచ్చాడు.

వామనరావుకి వరసలు కలిపే అలవాటుంది. నా భార్యను అక్కయ్యగారు, నన్ను బావగారని పిలుస్తూ మా ఇంట్లో సభ్యుడు అన్నట్లుగా భ్రాంతి కల్పిస్తున్నాడు.

వామనరావు నాదెప్పుడూ 'ఫ్రీ టాక్ టైం' అంటాడు. అంటే వామనరావుకి మొబైల్ ఉందని కాదు. వామనరావుకి మొబైల్‌లేదు. ఎవరిదైనా ఫుల్ చార్జ్ చేయించుకున్న మొబైల్ చూసి "అర్జంట్ కాల్, రెండు నిముషాలు, నా సిమ్ ప్రాబ్లం" అంటూ అలా అవతలి వాళ్ల టాక్‌టైం వాడేసి రోజులు గడుపుతున్నాడు.

ఆఫీసులో వామనరావు కనబడగానే మొబైల్ దాచేస్తుంటారు. పొరపాటున బల్లమీద మొబైల్ వదిలారా, అంతే! మళ్లీ కూపన్ రీచార్జ్ చేయించుకోవల్సిందే!

వామనరావు పెద్ద మొబైల్'వాలి' కనీసం రెండు రూపాయలు ఖర్చు చెయ్యందే నిద్ర పట్టదు, బయటి వాళ్ల సెల్‌లో.

మా ఇంటికొచ్చి అక్కయ్యగారూ అంటూ నా భార్య సెల్ వాడేస్తున్నాడు. దాంతో కూపన్ల ఖర్చు ఎక్కువ అయ్యింది.

చివరకి మొబైల్ ఖర్చులకి బ్యాంక్ లోన్ తీసుకోవాలా? అనే పరిస్థితి వచ్చింది.

★ ★ ★

రాత్రి 9-30. టీవీలో 'తీరం చేరని పడవ' ఆరువేల ఎపిసోడ్ వస్తోంది. నేను ఎఫ్.ఎం. రేడియో వింటున్నా. కొంచెం నయం. పాతపాటలు వస్తున్నాయి.

జీవితం కొంచెం హాయిగా ఉందునుకున్నా, మొబైల్ మ్రోగింది.

"హలో" అన్నాను.

"ఏమిటి బావా? ఈ మధ్య రోమాంటిక్‌గా తయారవుతున్నావు? ఏంటి సంగతులు?"

మరదలు మహిమ లైన్‌లో ఉంది. ఎంతసేపు మానీటర్ అవుతుందో అనుకుంటూ "నా బ్రతుక్కి అదొక్కటే తక్కువ అయ్యింది" అన్నాను కాస్త నిరాశగా.

"నీకేం తక్కువ బావా? నెలక్రితం జుట్టుకి రంగు వెయ్యడం మొదలుపెట్టావు. ఇప్పుడు ధీరే ధీరేసే జిందగీ మే ఆనా, ధీరే ధీరేసే దిల్‌కో చురానా' అనే పాట హలో ట్యూన్‌లో పెట్టావు. వాటం చూస్తే ఎవరో గర్ల్ ఫ్రెండ్ తగిలినట్లుంది"

"మీ అక్క ఉండగా వేరే గర్ల్ ఫ్రెండ్ ఎందుకు? ఈ హలో ట్యూన్ సుపుత్రుడి ఘనకార్యం"

"పాపం పాలు కారే పసివాడిని అనడం ఎందుకు బావా? నీ ఘనకార్యమే"

"సర్లే, నీ పెళ్లి త్వరగా చెయ్యకపోతే ఇలా గొడవ చేస్తావన్నమాట" అన్నాను.

"బావోయ్! ఈసారి వచ్చినప్పుడు మల్టీప్లెక్స్ సినిమాకి తీసుకెళ్లలేదనుకో, బావకో గర్ల్ ఫ్రెండ్ అని అక్క చెవిలో ఊదేస్తాను: దాంతో అక్క నేను చెప్పింది నమ్మేస్తుంది. అప్పుడు జీవితం తకధిమి తకధిమి అయిపోతుంది! ఏమనుకున్నావో."

"సర్లే! దిక్కుమాలిన సినిమాకి తీసుకువెడతాను. మీ అక్క దగ్గర ఏం నోరుజారకు అని మరదల్ని బ్రతిమాలుకుని నా మొబైల్ జాగ్రత్తగా స్విచ్ ఆఫ్ చేసి పడుకున్నా.

మర్నాడు సుపుత్రుడ్ని అడిగా!

"హలో ట్యూన్ డౌన్‌లోడ్‌కి ఎంత అవుతుంది?"

"వాట్ డాడ్? జస్ట్ ట్వంటీ రూపీస్"

తెలుగు మాట్లాడడు. చిన్నప్పటినుండీ కాన్వెంటు చదువులు.


"నెలా నెలా హలో ట్యూన్ అప్‌డేట్‌కి"

## ఎత్తైన హనుమాన్



ప్రపంచంలో అతి పెద్ద హనుమాన్ విగ్రహం ఎత్తు 80 అడుగులు. అది ఉన్నది ఇండియాలో కాదు. ట్రినిడాడ్ అండ్ టొబాగో ద్వీపాలలో! మరో చిత్రమేమంటే ఆ విగ్రహం, ఆలయం జొన్న చేను మధ్యలో ఉండటం.

-తటవర్తి



"జస్ట్ తర్టీ రూపీస్!వాట్ డాడ్! వై యు ఆర్ ఆస్కింగ్ ఆల్ దీజ్ క్వొశ్చెన్స్?"

"డబ్బులు చెట్టుకి కాస్తున్నాయా? నీ ఇష్టం వచ్చినట్టు డౌన్‌లోడ్‌లు, మొబైల్ ముట్టుకున్నావా? చీరేస్తాను!"

"చెట్టు, డబ్బులు అంటున్నారు ఐ కాంట్ అండర్‌స్టాండ్!"

"పాకెట్ మనీ కట్ చేస్తే అన్నీ అర్థం అవుతాయి" అన్నా కోపంగా!

"రామ్మా. మీ నాన్న మూడ్ బాగులేదే"ని పిల్లవాడిని తీసుకొని వెళ్లిపోయింది శ్రీమతి.

★ ★ ★

రాత్రి బాస్ మిస్ కాల్ ఇచ్చాడు. పిసినారి పీనుగ!

ఇప్పుడు ఫోన్ చేస్తే మెదడు తింటాడు. అందుకని భార్యని పిలిచి ఊళ్ళో లేనని చెప్పించాను.

అబద్ధాలు ఆడాలి తప్పదు!

ఆరోజే నిర్ణయం మొబైల్ వాడకం తగ్గించాలని!

మొబైల్ బిల్ రెండు వందలకి మించకూడదని ఇలా చాలా నిర్ణయాలు తీసుకొని నిద్రపోయాను.

సాయంత్రం ఇంటికి వస్తూ మొబైల్ గురించి ఆలోచిస్తూ రోడ్డు ప్రక్కగా నడుస్తున్నాను.

సరిగ్గా చూసుకోలేదు. టెలిఫోన్ డిపార్ట్‌మెంట్ వాళ్లు త్రవ్విన పెద్ద గోతిలో పడిపోయాను.

పైకి వచ్చే మార్గం లేదు. 'హెల్ప్ హెల్ప్' అని అరిచాను. ఎవరూ పలకలేదు.

అప్పుడు గుర్తుకువచ్చింది మొబైల్. సెల్ ఆన్ చేసి చూస్తే సిగ్నల్ లేదు.

సమయానికి పనికి రాలేదు మూడవేల మొబైల్! ఏం చెయ్యాలో తెలియక 'హెల్ప్ హెల్ప్' అని అరిచాను.

ఆరోజు వాలంటైన్స్ డే! ఒళ్లు మరిచిన ప్రేమికుల జంట కాలుజారి నా నెత్తిమీద పడ్డారు.

గోరుచుట్టు మీద రోకలి పోటులా! వాళ్లు మొదలుపెట్టారు నా గొంతుకి కోరస్‌లా 'హెల్ప్ హెల్ప్' అని.

ప్రేమికుల జంట మొబైల్స్ తీసి ట్రై చేసారు. 'టవర్' లేదు.

"అందుకే చెప్పాను, బైక్ తీసుకురమ్మని" అని సణుగుతోంది అమ్మాయి.

"బైక్ తెస్తే సరాసరి స్వర్గానికే పోయేవాళ్ళం" అన్నాడు అబ్బాయి.

"మీ గోల సరే మళ్లీ గట్టిగా హెల్ప్ అనండి"

అందరం హెల్ప్ అనగానే ఒక పోలీసు విని మమ్మల్ని రక్షించారు.

రాత్రి తొమ్మిదిన్నరకి కట్లతో ఇంటికి చేరుకున్నాను. ఈలోగా మా ఆవిడ సెల్ ట్రై చేస్తే అది బిజీ.

ఫోన్ ఎందుకు ఎంగేజ్ పెట్టావని అడిగాను.

అసలు విషయం చెప్పిందావిడ. వామనరావుని హాస్పిటల్‌లో చేర్చారని.

నేను వెళ్లాక అర్జంటని బాస్ పంపించాడని వామనరావుమా యింటికి వచ్చాడట.

వచ్చినవాడు తిన్నగా ఉండకుండా ఛార్జింగ్‌లో ఉన్న నా భార్య మొబైల్‌ని చూసి "అక్కయ్యగారు అర నిముషం ఫోన్" అని చెప్పి ఎలాంటి మొహమాటం లేకుండా మొబైల్ చెవి దగ్గర పెట్టుకొని బాతాఖాని కొట్టడం మొదలుపెట్టాడట. అలా మాట్లాడుతుంటే పది నిముషాలు తర్వాత మొబైల్ పేలిపోయిందట.

జరిగిన విషయం ఏమిటంటే మొబైల్‌లోని బ్యాటరీ ఫలానా తేదికి ముందు తయారయ్యిందట. కనుక ఈ నెంబర్‌గల బ్యాటరీలున్నవారు తమ బ్యాటరీలను వాపస్ చేయాలని పేపర్లో కూడా వార్త వేసారుట.

అలా తేదికి ముందు తయారయ్యిన బ్యాటరీలు చార్జింగ్ టైమ్‌లో పేలుతున్నాయని పేపర్లో వార్త వచ్చినా ఇంట్లో ఎవరూ చదవలేదు.

పిసినారి వామనరావుకి బాగా తిక్క కుదిరింది.

రెండు నెలల తర్వాత కోలుకున్నాడు. ఒక చెవి చెవుడు వచ్చింది. మనిషి చాలా డీలా పడిపోయాడు.

అంతా మన మంచికే అనుకున్నా. మొబైల్స్ తీసి పారేసి మళ్లీ ల్యాండ్ లైన్ ఏర్పాటు చేసుకున్నా.

జీవితం ప్రశాంతంగా నడుస్తోంది!

★



## పాపం మీరా జాస్మిన్

ఓ కేరళ కుట్టి అశిన్ తమిళ సినిమా రంగాన్ని కోపం తెప్పించి బ్యాన్‌కి చేరువైతే, మరో కేరళ కుట్టి మీరా జాస్మిన్ కూడా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కుంటోందిప్పుడు. మలయాళ ఫిలిం అసోసియేషన్ వారు తమ సంస్థకి నిధులు సమకూర్చుకునేందుకు నిర్మించే ఓ భారీ చిత్రంలో దాదాపు మలయాళ తారలంతా నటిస్తుంటే మీరా జాస్మిన్ మాత్రం తనకి కాల్షీట్లు లేవని నిర్మొహమాటంగా చెప్పేసిందిట. దాంతో అసోసియేషన్ పెద్దలకి కోపం వచ్చి ఇకపై ఆమె ఎలాంటి మలయాళ సినిమాలోనూ నటించకూడదని గట్టిగా నిర్ణయించారట.

